ఆంధ్రప్రభ

# విద్యార్థులకు సేవా దృక్పథం అవసరం

## లెండి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ

## దువ్వుపేటలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



డెంకాడ, నవంబర్ 9 (ఆంధ్రప్రభ) : విద్యార్థులకు సేవా దృక్పథం అవసరమని లెండి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ అన్నారు. మండలంలోని దువ్వుపేట గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ఆదివారం అనిట్స్ ఆస్పత్రి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 150 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ప్రజలకు ఆరోగ్య సలహాలను వైద్యులు అందించారు. దీంతో గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని దిగ్విజయంగా ముగిసింది. విద్యార్థి వాలంటీర్లు యశ్వంత్, తను శ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జనని, షజిద్ శిబిరంలో సేవలందించారు. శిబిరాన్ని నిర్వహణకు సహకారాన్ని అందించిన గ్రామ పెద్దలకు, సేవలు అందించిన వలంటీర్లకు ప్రోగ్రాం ఆఫీసర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాలాంధ్ర

# ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

## ముగిసిన లెండి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం




విశాలాంధ్ర -డెంకాడ: లెండి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దువ్వపేట గ్రామంలో నిర్వహించ బడిన వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరం విజయవంతంగా ముగిసినదని సంస్థ జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డా రవితేజ ప్రకటించారు. చివరి రోజున అనిట్స్ హాస్పిటల్ తో కలిసి సమగ్ర వైద్య, దంత పరీక్ష శిబిరాన్ని నిర్వహించి సుమారు 150 మంది ప్రజలకు డాక్టర్ల తో ఉచిత సంప్రదింపులు, స్క్రీనింగ్‌లు, చికిత్సలను అందించింది. రక్తపోటు మరియు రక్తంలో షుగర్ కంట్రోలింగ్ వంటి ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా గ్రామ పెద్దలు నారాయణ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వాలంటీర్లను అభినందించగా వారి సహకారానికి వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు. సభలో వారి అనుభవాలు పంచుకుని, సేవా శిబిరం జరిగిన తీరును నెమరు వేసుకున్నారు. డాక్టర్ రవి తేజ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, వాలంటీర్ల కృషిని ప్రశంసించి, యువతీ యువజనులు గ్రామ అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలని ముఖ్యంగా తెలిపారు. విద్యార్థి వాలంటీర్లు యశ్వంత్, తాను శ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జానని, షజిద్ కార్యక్రమ నిర్వహణను చూసుకున్నారు.

Date: 09/11/2025, Edition: 100(Vizianagaram), Page: 3
Source : https://epaper.visalaandhra.com/

# ముగిసిన 'లెండి'

# ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ప్రజాశక్తి- డెంకాడ

లెండి ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో దువ్వుపేట గ్రామంలో వారం రోజులు పాటు నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరం ఆదివారంతో ముగిసింది. చివరి రోజు గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టర్ రవితేజ అధ్యక్షతన అనిట్స్ హాస్పిటల్‌తో కలిసి సమగ్ర వైద్య, దంత పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 150 మంది ప్రజలకు డాక్టర్లతో ఉచిత సంప్రదింపులు, స్క్రీనింగ్‌లు, చికిత్సలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వాలంటీర్లు యశ్వంత్, తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జానని, షజిద్ పాల్గొన్నారు.

Date: 2025-11-10, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com